గంజాయి విక్రయిస్తే చర్యలు

- మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల టౌన్, జనవరి 21 : నియోజకవర్గంలో గంజాయి, బెల్ట్‌షాపులు, నిషేధిత పదార్థాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హర్షవర్ధన్ హెచ్చరించారు. ఆదివారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి నియోజకవర్గంలోని అన్ని బెల్ట్‌షాప్‌లను మూసివేయాలని ఆదేశించారు. గంజాయి విక్రయాలు, బెల్టుషాపుల నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇచ్చిన వారికి రూ.10వేలు బహుమతి అందజేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. వైన్స్‌షాపుల నిర్వాహకులు బెల్టుషాపులకు మద్యం సరఫరా చేయొద్దని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీతోపాటు ఎమ్మెల్యే మొక్కలు నాటి నీళ్లు పోశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు, మహబూబ్‌నగర్ డీఎస్పీ మహేశ్‌గౌడ్, సీఐలు రమేశ్ బాబు, జములప్ప, ఎస్సైలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మూసాపేట, జనవరి 21 : ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలం శాఖాపూర్‌లో ఆదివారం పలు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ గోదా జమన్నగౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నాగరాజు, యాదయ్య, రాజేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రసాద్, సాయిరాం, భాస్కర్‌గౌడ్, కరుమూర్తి, బాలస్వామి, వెంకటయ్య, చంద్రయ్య, పుష్పమ్మ, రవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లపై విచారణ

మహబూబ్‌నగర్, జనవరి 21 : కేసీఆర్ ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇండ్లను నిర్మించి అందించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులను విచారణ చేపడుతున్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ అర్బన్ పరిధిలోని దివిటిపల్లిలో ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారులవివ రాలు అడిగి తెలుసుకున్నారు.

పుణ్యక్షేత్రాలకు భజనపరులు

దేవరకద్ర, జనవరి 21 : మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ధనుర్మాసం పురస్కరించుకొని నగర సంకీర్తన చేసిన 26 మంది భజనపరులను ఆదివారం తెలవారు జామున బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి భజనపరులను భద్రాచలం, విజయవాడ తదితర పుణ్యక్షేత్రల సందర్శనకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధనుర్మాసం పురస్కరించుకొని ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానంలో ప్రత్యేక భజనలతోపాటు ప్రతి రోజు తెలవారుజమున పట్టణ పుర వీధుల గూండాన గరసంకీర్తన చేయడంతో తీర్థయాత్రలకు పంపించినట్లు పేర్కొన్నారు.

సర్పంచ్‌కు ఆర్థికసాయం

నవాబ్‌పేట, జనవరి 21 : మండలంలోని పోమాల సర్పంచ్ కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పలువురు సర్పంచులు ఆదివారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్‌గౌడ్, మండల అధ్యక్షుడు సత్యం, యాదయ్యతది తరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..

మిడ్జిల్, జనవరి 21 : మండలంలోని మసిగుండ్లపల్లికి చెందిన తిరుపతి ఐదు రోజుల కిందట ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న 2006-07 పదో తరగతి బ్యాచ్ స్నేహితులంతా ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.35వేల ఆర్థికసాయం అందజేశారు. ఆర్థికసాయం అందించిన వారిలో శ్రీశైలం, రాము, రమేశ్, రాములు, వినోద్, నజీర్,ఆ ంజనేయులు, కుమార్‌త దితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

మక్తల్ అర్బన్, జనవరి 21 : రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు మక్తల్ విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ గోపాలం తెలిపారు. ఆదివారం పట్టణంలోని సాయిజ్యోతి ఉన్నత పాఠశాల మైదానంలో టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో స్వప్న, హారిక, వినయ్, నవీన్, శివకుమార్, సాయికుమార్ ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. హైదరాబాద్‌లోని కాచిగూడలో సోమవారం నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎమ్మెల్యే వాకిటిశ్రీహ రితోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి విజ్ఞానమేళాకు ఎంపిక

నారాయణపేట రూరల్, జనవరి 21 : ఈ నెల ఒకటవ తేదీ నుంచి 19వరకు ఆన్‌లైన్‌లో జిల్లాస్థాయి విజ్ఞానమేళా నిర్వహించారు. నారాయణపేట జిల్లా నుంచి 64 ప్రాజెక్టులను ప్రదర్శించగా, 10 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు డీఈవో అబ్దుల్‌గని ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ విభాగంలో 5, జూనియర్ విభాగంలో 5 ప్రాజెక్టులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈవో అబ్దుల్‌గని,డీఎ స్‌వో భానుప్రకాశ్‌అ భినందించారు.

కేంద్రం పరిధిలోకి వెళ్లకుండా చూడాలి

మక్తల్ టౌన్, జనవరి 21 : తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులు కేంద్రం ఆధీనంలోకి వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి అన్నారు. ఆదివారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం కేఆర్ఎంబీ ద్వారా తమ ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇదే జరిగితే తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై కేంద్రానికి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సైన్స్‌మేళాలో విద్యార్థిని పత్రిభ

కృష్ణ, జనవరి 21 : మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని భానుప్రియ జిల్లా జూనియర్ విభాగం నుంచి పర్యావరణ జీవన విధానం అనే అంశంపై హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌ప్లాంట్ అనే అంశాన్ని సైన్స్‌మేళా ద్వారా ఆన్‌లైన్‌లో ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌పాటిల్‌ఆ దివారం అభినందించారు.

మందిపల్లిలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

జడ్చర్ల : గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న సిబ్బంది

మూసాపేట బస్టాండ్ అవరణలో కట్టిన కాషాయం జెండాలు

జయరామ జయ జయ రామ..

ధన్వాడ/మరికల్, జనవరి 21 : ధన్వాడ మండలంలోని మందిపల్లి, మరికల్ మండలంలోని చిత్తనూర్ గ్రామాల్లోని రామాలయాల్లో ఆదివారం శ్రీరాముడి విగ్రహాలకు అభిషేకం, యజ్ఞహోమాలు, ఊరేగింపు నిర్వహించారు. సోమవారం విగ్రహాల ప్రతిష్ఠాపన ఉంటుందన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

నగర సంకీర్తన..

ఊట్కూర్, జనవరి 21 : అయోధ్యలో సోమవారం నిర్వహించే రామమందిర ప్రారంభోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలకేంద్రంలో రామభక్తులు నగర సంకీర్తన నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరామ జయరామ జయ జయరామ నినాదంతో మార్మోగింది. సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు చేసిన శ్రీరామ చరిత నృత్యాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సామాజిక సమరసత విభాగ్ కన్వీనర్ నర్సింగప్ప, ఎంపీటీసీ హన్మంతు, వీహెచ్‌పీ నాయకులు భీంరాజ్, రాములు, భాస్కర్, వెంకట్‌నారాయణ, కేశవరావు, నర్సింహ ఉన్నారు.

ముస్తాబైన పల్లెలు..

మూసాపేట, జనవరి 21 : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ పూజా మహోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాలతోపాటు ఆయా గ్రామాల్లో కాషాయం జెండాలతో ముస్తాబు అయ్యాయి. సోమవారం ఆయా గ్రా మాల్లోని పలు దేవాయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టెందుకు గ్రామాల పెద్దలు, ఆలయాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు చేర్పాటు చేశారు. అదేవిధంగా ఇంటింటి జై శ్రీరాం అంటూ రాయడం, ప్రమిదాలను, జెండాలన పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్ద సోమవారం జెండాలు కట్టడంతోపాటు, సా యంత్రం దీపాలను వెలిగించాలని సూచిస్తూ పంపిణీ చేశారు.

నారాయణపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ నాయకులు

నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు, వీహెచ్‌పీ నాయకులు

కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ

నారాయణపేట టౌన్, జనవరి 21 : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం పట్టణంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యాద్గీర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి కాషాయ ధ్వజాలతో పురవీధుల గుండా బైక్‌ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా చిన్నారులు సీతారామ లక్ష్మణుల వేషాధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పట్టణంతోపాటు గ్రామాల నుంచి అయోధ్యకు వెళ్లిన 70 మంది కరసేవకులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ కార్యవాహ రాము, సహకార్యవాహ ప్రభాకర్, వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు నర్సింహులు, వెంకట్రాములు ఉన్నారు.

ఆలయాలు శుద్ధి..

దామరగిద్ద, జనవరి 21 : మండంలోని ఆలయాలను ఆదివారం భక్తులు శుద్ధి చేశారు. సోమవారం అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, జనవరి 21 : మండలంలోని గంగాపూర్ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం, జడ్చర్ల వేంకటేశ్వరస్వామి, సకలదేవతలు, సత్యనారాయణస్వామి ఆలయాలను పూజారులు, సిబ్బంది ఆదివారం శుద్ధి చేశారు.

ఆదిఅంజన్న ఆలయంలో పూజలు

కోయిలకొండ, జనవరి 21 : మండల కేంద్రంలోని ప్రసిద్ధ ఆది ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో రామచంద్రస్వామి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూజారులు తెలిపారు. సోమవారం ర్యాలీ, అన్నదానం ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మూసాపేట(అడ్డాకుల), జనవరి 21 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందని ఘటన ఆదివార చోటుచేసుకున్నది. అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డి కథనం మేరకు మండలంలోని గుడిబండ గ్రామానికి చెందిన వడ్డె నారాయణకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో చినకన వాడైన ఆంజనేయులు(33) డ్రైవర్ పనిచేస్తున్నాడు. కాగా ఆదివారం తెల్లవారుజామున అడ్డాకుల నుంచి గుడిబండ గ్రామానికి మోటర్ సైకిల్‌పై వెళ్తుండగా కేజీఎన్ ధాబా సమీప జాతీయ రహదారి వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆంజనేయులు అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి పద్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రయాణికురాలి పర్సు చోరీ

జడ్చర్ల టౌన్, జనవరి 21 : కొందుర్గు మండలం చౌదరిగూడ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రాధిక ఆదివారం జడ్చర్ల నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు జడ్చర్ల ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చింది. బస్సు ఎక్కే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె పర్సును దొంగిలించారు. ఈ విషయాన్ని గుర్తించిన బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పర్సులో రూ.14వేల నగదు ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 21 : ఇటీవల మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బందిపై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేసే విధుల్లోకి తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, మహేశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని గురుకులాలను ఒకే గొడుకు కిందకు తీసుకురావాలని, పనిచేసే ఉపాధ్యాయులకు భరోసా కల్పించాలన్నారు. అనంతరం టీమ్రిస్ ఉమ్మడి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీధర్‌రెడ్డి, జావేద్, పద్మ, శంకర్, రాజేశ్, సుమిత్ర, ఫరూఖ్‌అలీ, శేఖర్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు వెంకటేశ్ పాల్గొన్నారు.

కోయిలకొండ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం



మరికల్ : 1980-81 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

మరికల్, జనవరి 21 : 1980-81 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న వారంతా ఒక్కచోట కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43ఏండ్ల కింద పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్‌హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కాశీనాథ్‌గౌడ్, రాంచంద్రయ్య, ఆంజనేయరెడ్డి, ధనలక్ష్మి, రమాదేవి, శివదర్శన్, శ్రీనివాసులు, సత్యనారాయణరెడ్డి, కృష్ణయ్య, బసన్న, వేణుగోపాల్, నర్సింహయ్య, శ్రీనివాస్‌రావు ఉన్నారు.

కోయిలకొండలో..

కోయిలకొండ, జనవరి 21 : కోయిలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003సంవత్సరంలో పదో తరగ తి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జడ్చర్ల టౌన్, జనవరి 21 : జడ్చర్లలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం జెడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే 137,139, 141,142,143, 144, 146, 147 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు.

లెనిన్‌కు ఘన నివాళి

జడ్చర్ల టౌన్, జనవరి 21 : కార్మిక, కర్షకుల సంక్షేమం కోసం వ్లాదిమిర్ లెనిన్ ఎంతో కృషి చేశారని కార్మిక నాయకులు అన్నారు. 100వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్లలో వ్లాదిమిర్ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య, నాయకులు కృష్ణయ్య, ఇర్ఫాన్, సత్యం, రాజు, శ్రీనివాస్, నజీర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరి

నారాయణపేట, జనవరి 21 : వాహనదారులు ర్యాష్ డ్రైవింగ్ చేసినా, రోడ్డు నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, భగవంతు, దేవేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పెండింగ్ చలాన్లకు రాయితీని జనవరి 31వ తేదీ వరకు పొడిగించిందన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గురుకులాల్లో ప్రవేశానికి గడువు పొడిగింపు

పాలమూరు, జనవరి 21 : ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల గడువు ఈనెల 23వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లారెన్స్ రాణి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.

మైనార్టీ గురుకులాల్లో..

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 21 : జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల-1 పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 72079 98977 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తు గడువు పెంపు

నారాయణపేట టౌన్, జనవరి 21 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు గడువును ఈనెల 23 వ తేదీ వరకు పొడిగించినట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ దేవసేన ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

ఉచిత శిక్షణ ప్రారంభం

నారాయణపేట టౌన్, జనవరి 21 : పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి అగ్నివీర్, ఎస్ఎస్సీ జీడీ కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత తరగతులు ప్రారంభిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

కవయిత్రికి సన్మానం

పాలమూరు, జనవరి 21 : హైదరాబాద్‌లోని మోడల్ హౌస్‌లో శ్రీమద్రామాయణ కావ్యంపై జరిగిన చర్చాగోష్ఠిలో రామాయణంలోని స్త్రీ పాత్రల ఔన్నత్యం, సమకాలిన సమాజానికి ఇస్తున్న సందేశం అనే అంశంపై శాంతారెడ్డి ప్రసంగించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను సన్మానించి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఓటరు నమోదులో తప్పల్లేకుండా చూడండి

దేవరకద్ర : ఓటరు జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ రవినాయక్

నారాయణపేటలో ఓటరు జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

- కలెక్టర్ రవినాయక్

దేవరకద్ర, జనవరి 21 : ఓటరు జాబితలో తప్పులు లేకుండా చూడాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్ బీఎల్‌వోలకు సూచించారు. ఆదివారం మండలంలోని చౌదర్‌పల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా వివరాలు బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితలో మృతి చెందిన వారి పేర్లు తొలగించాలన్నారు. ఓటర్లు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మార్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఆదివారం, సోమవారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో 18 ఏండ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాసులు, డీటీలు శివరాజ్, అబ్దుల్ రహమాన్, ఆర్ఐ సురేశ్, సంతోష్, బీఎల్‌వో పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 21 : తప్పుల్లేకుండా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు బీఎల్‌వోలను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న స్పెషల్ కాంపెయిన్‌ను ఆదివారం తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదుతోపాటు చేర్పులు, మార్పుల కోసం వచ్చే ఓటర్లకు సహకరించాలన్నారు. అంతకుముందు ఓటరు నమోదు, సవరణ చేసుకునే పద్ధతిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, బీఎల్‌వోలు కమల, జరీనా బేగం పాల్గొన్నారు.

తప్పులు రానీయొద్దు

నారాయణపేట, జనవరి 21 : ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా రూపొందించాలని నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు సహాయ కేంద్రాలను ఆయన తనిఖీ చేసి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లను మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా తొలగించాలన్నారు. ఓటర్ల ఫొటోలు సరిగా లేకపోతే కొత్త ఫొటోలు తెప్పించుకొని సరిచేయాలన్నారు. తొలగించిన డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్ ఉన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు పరిశీలన..

ఊట్కూర్, జనవరి 21 : ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలని నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. ఆదివారం ఊట్కూర్, ఓబ్లాపూర్, పగిడిమర్రి, అమీన్‌పూర్ గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అభ్యంతరాలు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శివశ్రీనివాస్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఆర్ఐ శ్రావణ్, బీఎల్వోలు పాల్గొన్నారు.